# అదీ కంట్రోలే...?

"మహేశ్వర్"

"రాణీ!"

"ఓయ్!"

"చూడూ!" (నిట్టూర్పు)

"ఏవండీ! ఏదో పరధ్యానంగా, ఉంటున్నారు?"

"నీధ్యానమే రాణీ!"

"ఇన్నాళ్ళూ ధ్యానించింది చాలదూ?"

"ఉస్...ఎంతబాధ అనుభవించేను! రాణీ!"

"నాలుగ్రోజులై మీమనసు మనసులోలేదు-!"

"నిజం రాణీ! నామనసు నీ మనసులో కలిసిపోయింది!"

"మీరేదో పోగొట్టుకున్నట్టు ఫీలౌతున్నారు"

"లేదు రాణీ! పోగొట్టుకుంటానేమో అని భయం...! ఒక్కక్షణం మాటాడించవు!"

"మీరిష్టపడ్డాక కదా! అన్నాళ్లు మిమ్మల్ని ఎడబాసి ఉన్నాను! ఇంకెప్పుడూ మరి పుట్టింటికెళ్ళను!"

◆ ◆ ◆

"ఇన్ని నూట్లు ఎందుక్కుట్టించేవ్ రాణీ!"

"అన్నీ ఎన్ని? ఆరేగా! ఈఏడు ఫలసాయంలో చాలా డబ్బొచ్చింది."

"ఈ వాచీ గొలుసు—ఈ కండువా...అన్నీ నాకే...!"

"మీరుకాక నాకింకెవరు...?"

"రాణీ...కాఫీ తీసుకురా!"

(లేవబోతాడు)

"లేవకండి! ఏంకావల్సినా అందిస్తాను..."

(కాఫీతో తయారౌతుంది)

"రాణీ! కాలు కదుపుతే కందిపోతానేమో అని ఇలా నువ్వు సేవ చెయ్యడం..."

"మీరు కష్టపడకూడదు..."

"రాణీ నాకష్టం ముందుంది!"

"నేను బతికుండగా మీ కేలోటూ రానివ్వను."

"రాణీ! నన్ను సోమరిపోతుగా తయారుచేస్తున్నావు—నాకు ముందు రాబోయే కష్టం, బాధవ్యథ నీకర్థం కాలేదు...!"

"తీరి కూర్చుని కష్టాల్ని ఆహ్వానిస్తారెందుకు?"

"రా...ణీ...!"

"అలా షైరు వెడదాంరండి—మీబుర్ర చెడిపోతుందిహ...!"

"ఇంత గట్టిగా నన్నెన్నడూ ప్రేమించలేదు కదు రాణీ!"

"అబ్బ! నేను ఆ ప్రేమలన్నీ కొలవలేను... పదండి షైరు వెళ్దాం!"

◆ ◆ ◆

"రాణీ! నీ సిగలో పూలమీంచి వచ్చే పరిమళాన్ని పొందటం, నీ బుగ్గల అందాల్ని కరువుతీరా కళ్ళల్లో నింపుకోటం ఇహ ఆఖరేమో! రాణీ నా





షెలెట్ క్విక్ రిట్

నిబ్బుకాగితానికి తాకగానే వ్రాయు స్వదేశిరాలలో ఇది శ్రేష్ఠమైనది, ఈపేరు గ్యారంటీ సూచించును. పౌంటన్ పెన్‌కు క్విక్‌రిట్ వాడుడు.

తయారుచేయువారు: షెలెట్ బ్రదర్సు
8, లక్ష్మదాస్ వీధి, పి. టి. మద్రాస్.

# దొంగనిల్వల, దొంగలాభాల నిరోధమునకు 1943 లో చెయ్యబడిన చట్టములోని

## ప్రధాన అంశాలు

స్పష్టంగా కంట్రోలుక్రిందలేని సరుకులను దొంగలాభాలకు అమ్మకుండా, వాటిని దొంగతనంగా నిల్వచెయ్యకుండా అడ్డుపెట్టే నిమిత్తము ఈ చట్టము అమలు జరపవలసివచ్చింది. ఈ చట్టమును అమలుజరిపే ఉద్యోగి — కంట్రోలర్ జనరల్, సివిల్ సప్లయిస్, బొంబాయి. ఇందునిమిత్తము ఆయనకు ఇండియా ప్రభుత్వపు ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్ శాఖవారు విశేషంగా అధికారాలు యిచ్చారు.

వస్తువులను కొనుక్కొనేవారయిన మీయొక్క కాపుదలకు ముఖ్యంగా ఉద్దేశింపబడిన ఈ చట్టముయొక్క వివరాలను పూర్తిగా తెలుసుకొనుడు.

### వర్తకుడు

1 దిగుమతిఅయిన సరుకు ధరకుగాని, ఉత్పత్తికోసం గాని ఖర్చుపెట్టిన డబ్బునకు కొంత కమిషను చేరుస్తారు. యుద్ధానికిపూర్వం వ్యాపారంలో ఎంతకమిషను చేర్చేవారో అంతకంటె ఎక్కువచేర్చుటకు వల్లకాదు. కాని, కొన్ని సందర్భాలలోమాత్రం సివిల్ సప్లయిల కంట్రోలరు అనుమతితో నూటికి 20 పైన చేర్చుతంవుంటుంది.

2 పది రూపాయలకుపైన, ఎంత అమ్మినప్పటికీ రసీదు యివ్వాలి.

3 అడిగినప్పుడు అంతకు తక్కువ అమ్మకములకైనా సరే రసీదు యివ్వాలి.

4 సరుకును కొంత పరిమితికంటె ఎక్కువ నిలువ వుంచరాదు.

5 సాధారణంగా సరుకు అమ్మను అనకూడదు.

### కొనేవారికికూడా బాధ్యతలున్నాయి

సరుకు కొనేవారు 7 వ సెక్షనులో తెల్పబడిన సరుకును తనకు తన కుటుంబానికి మూడునెలలకు సరిపోయేకంటె ఎక్కువ నిలువచెయ్యరాదు. అల్లాగచేయడం నేరము. శిక్షపడుతుంది.

ఈ వాస్తవ విషయాలను జాగ్రత్తగా చదవండి. మీరుకొనే వస్తువులకు మితిమీరిన ధరలు యివ్వవద్దు. కొత్తకంట్రోలు నిర్ణయాలకొరకు ఎదురు చూడండికూడా. అదేశ్రద్ధతో, కొత్తతరగతుల వస్తువులపై కంట్రోలు పెట్టడానికి ప్రభుత్వం పరిశీలిస్తూ వుంటుంది.

తను దగాపడినట్టు తోచిన కొనుబడిదారు, లేదా కంట్రోలు వుత్తరువును వర్తకుడు అతిక్రమించినట్టు అనుమానించినవారు స్థానిక అధికారులకో, ఈ కార్యాలయానికో ఫిర్యాదుచెయ్యాలి. చట్టం ప్రకారం దోషులను వెన్వెంటనే విచారణచేస్తారు. వారికి జరిమానాయో, 5 సంవత్సరములవరకు జెయిలుశిక్షనో, నిల్వసరుకును వశపరుచుకొనడమో, లేదా ఈ మూడుశిక్షలనో విధిస్తారు.

షరా: కొన్ని నేరాలలో దోషం చెయ్యలేదని ఋజువుచేసుకొనే భారం దోషంఆరోపణ అయినవానిపై వుంటుంది. ప్రాసిక్యూషనువారు కాక, తను నిర్దోషినని అతడు ఋజువు చేసుకోవాలి.

> **ఆరుమంది పెద్దషాపు యజమానులకు శిక్షలు**
>
> దేహరాడున్, అక్టోబరు 8
>
> దొంగనిల్వల, దొంగలాభాల చట్టమును అతిక్రమించినందుకు దేరాడూన్‌లో ప్రసిద్ధ షాపుయజమానులు ఆరుమందికి సిటీ మేజస్ట్రేటుకోర్టులో శిక్షలు విధించబడ్డాయి. వారికితోడు, ఇంకా పదిమందికి శిక్షలు వెయ్యబడ్డాయి. వీరు 35 రూపాయలు మొదలు 1000 రూపాయలవరకు జరిమానాలు చెల్లించుకోవాలి.
>
> దొంగనిల్వలుచేసినందుకు, దొంగలాభాలు పొందినందుకు రోజురోజుకు ఎక్కువమందికి శిక్షలు పడుతున్నాయి. గవర్నమెంటు ఇన్‌స్పెక్టర్లు కొత్తకొత్త షాపులలో తణిఖీలు చేస్తున్నారు.

# యదార్థములు తెలుసుకోండి

# మీహక్కులను కోరండి

HOARDING & PROFITEERING

**HPPO**

PREVENTION ORDINANCE

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్,
న్యూఢిల్లీ, శాఖవారి ప్రకటన

AAA 1324 IG

కొచ్చే కష్టం నీకు తెలుస్తే నువ్వు ఎంత బాధపడతావో కదా...నాబాధకన్న...!"

"మీకు మతిపోలేదు కద—ఎందుకండీ అంత నిస్పృహ! సంవత్సరం ఎడబాటువల్ల పడ్డ వ్యథలన్నీ మాయమైనాయ్! ఇహ యెన్నడూ మనం వీడిపోం—మీకు రాబోయే కష్టం యెక్కడుంది?"

"రాణీ! నువ్వు హంతకురాలివి! నీహృదయం ప్రేమా, సర్వస్వం నా అధీనం యెందుకు చేసేవ్? పర్యవసానం నీకు తెలీదు—"

"అదేదో చెప్పండి!"

"ఒద్దు...ఒద్దు రాణీ! నేను విరహంతో చచ్చిపోతాను. నిన్నుగురించిన తలపులతో పిచ్చెత్తిపోతాను..."

"మీకు నిజంగా మతిపోయింది!"

"ఇంకో క్షణానికి నీకూ పోతుంది..."

"అబ్బ—మీ మనసులో మాట చెప్పరు కద! మీ బాధలు నాకు చెప్పకూడదా—నాకన్నా మీ కెవరేనా ఉన్నారా?"

"ఉన్నా బావుండేది..."

"చెప్పరూ! ఆ మీక్కలిగే బాధేదో? కష్టమేదో?"

రాణీ! మళ్ళా నాకూ దూరంగా జరిగిపోతావ్? నాబతుకు ఎన్నిఅమావాస్య లవుతుందో!"

"మిమ్మల్ని ఒదిలి ఒక్క క్షణం ఎక్కడికీ వెళ్లను. మీమీద ఒట్టు..."

"కాని మనల్ని విడదీసే చట్టం, రూల్సు—నీకు తెలీదు రాణీ!"

"ఏఖర్మం యెరగని సతీపతుల్ని విడదీయటానికి ఏచట్టానికి అధికారం ఉంది? అసలు ఆధారం యెక్కడుంది?"

"అదే ఆలోచిస్తున్నాను! రాణీ! నీకేసు ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టానికి వర్తిస్తుందా లేదా అని...!"

"నేనేం నేరం చేసేను?"

"లవ్ హోర్డింగు రాణీ!"

"లవ్ హోర్డింగు!"

"ఆఁ...!!"

"ఔను రాణీ! హెచ్. పి. పి. ఒ."

హోర్డింగు, ప్రాఫిటేరింగు చట్టప్రకారం నువ్వు శిక్షార్హురాలవే!

"నిజం?"

---

పీడకలలో రేయి గడిచింది
ఆనాటికి ఈనాటికి ఆ వైపు
వత్తాలేదు రావుబహద్దరుగారు!

# అభాసు

రాళ్లబండి నరసింహమూర్తి

నడిరేయి
కటిక చీకటిలో
నాట్యమాడే నక్షత్రాల్లో
ఈలలేసే గాలుల్లో
ఎముకలు కొరికే చలిలో
లోకం కళ్ళను కప్పెయిటానికి
వేశిన బుర్ఖాలో మునిగిపోయి
అర్ధరాత్రి కామవాంఛ
రేకెత్తినదానికి తట్టుకోలేక
లేనిపత్నిని మర్చిపోతూ
మీసాలకు రంగుదిద్ది
కట్టుడు పళ్లను సరిచేసికొని
రాబోయే రావుబహద్దరు
సానివీధిలో నాకసాని
తలుపు మెల్లగా టక్! టక్ !!
తలుపు తియ్యటం వెయ్యటం
చీకట్లోనే జరిగాయి.
ముత్తుక ముదుసలైనా
సరసాల వరుస తప్పలేదు
ఆనంద డోలికల్లో అహం తప్పి
ఆడుకుంటూ ఆనందిస్తూ
మోతాదుకు సరైన 'ఢా'మ్మని
బుగ్గలు కందేలా గాట్టిముద్దు
సరసానికి సరసం, మళ్లీ
కమ్మని ముద్దును ముసలి
బుగ్గల్లోంచి పుంజుకోబోయి
రెండు బుగ్గలూ నొక్కేసరికి
తాళలేక కట్టుడు పళ్లు
చేతుల్లోకి వూడిపడ్డాయి
సరసం విరసం కాకుండానే
బోసి నవ్వులో బోసిపోతూ
తల వంచుక తగని సిగ్గుతో
రహస్యం రభస వకుండా
కతార్థమథనం నాకసాని
చేతుల్లో ఘల్లున మ్రోగాయి
అభానుకు అహోరిస్తూ
కటిక చీకటి చలిగాడ్పులో
వెక్కిరించే నక్షత్రాల్లో
ఎగసందోసిన కోపంతో
నెత్తిన గుడ్డేసుకొని
హాలో లక్ష్మణా! వునూరుకుంటూ